ఎంబీఏ కోర్సు ఎక్కడుంది?

మా అబ్బాయి బీకామ్ బిజినెస్ అనలిటిక్స్ చదువుతున్నాడు. టీఎస్ ఐసెట్ ద్వారా ఎంబీఏ బిజినెస్ ఎనలిటిక్స్ ప్లేస్‌మెంట్స్ అందించే కాలేజీలు ఏవి? - ఎం. నాగరాజు

■ ప్రస్తుత పరిస్థితుల్లో ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సు చదివినవారికి ఉద్యోగ మార్కెట్‌లో చాలా డిమాండ్ ఉంది. తెలంగాణలో ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో మాత్రమే ఈ కోర్సు 2017 నుంచి అందుబాటులో ఉంది. మనదేశంలో ఈ ప్రత్యేక కోర్సును తొలిసారిగా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఇది గత రెండు సంవత్సరాలుగా దేశపు టాప్ టెన్ ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సుల్లో స్థానం సంపాదిస్తూ ఈ రంగంలో నిపుణుల్ని అందిస్తోంది. ఇక్కడ ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ చేయాలంటే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీ)-2023 రాయాలి.. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ 19 ఏప్రిల్, 2023. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాక, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కి కూడా దరఖాస్తు చేయాలి. ప్రవేశపరీక్ష మార్కులకు 60% వెయిటేజీ ఇచ్చి, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలను 40 మార్కులకు నిర్వహించి, ఉమ్మడి ప్రతిభ ద్వారా ప్రవేశాలు నిర్వహిస్తారు. హైదరాబాద్‌లో ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సు ఇంకా వివిధ ప్రైవేటు యూనివర్సిటీలు/ బిజినెస్ స్కూళ్లలో ఉంది. ఆయా విద్యాసంస్థల వెబ్‌సైట్‌లను సందర్శించి ప్రవేశ విధానాల గురించి తెలుసుకోండి. టీఎస్ ఐసెట్ ద్వారా తెలంగాణా రాష్ట్ర యూనివర్సిటీల్లో/ అనుబంధ కళాశాలల్లో మాత్రమే ఎంబీఏ అడ్మిషన్ పొందవచ్చు. కానీ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల్లో/ కళాశాలల్లో ప్రత్యేక ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సు అందుబాటులో లేదు. సాధారణ ఎంబీఏలో మార్కెటింగ్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్‌లతో పాటు ఒక స్పెషలైజేషన్‌గా మాత్రమే బిజినెస్ అనలిటిక్స్ సబ్జెక్ట్ అందుబాటులో ఉంది.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

అర్హతలు..

స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్, ఎకనమిక్స్, బిజినెస్ సంబంధిత చదువులు పూర్తిచేసిన వారికి ఇది అనుకూలమైన రంగం. ఎస్‌క్యూఎల్, టాబ్లూ, క్విక్ సైట్, పైతాన్ వంటి ప్లాట్‌ఫామ్స్ ఉపయోగించడంలో ప్రొఫెషనల్ సర్టిఫికేషన్స్ ఉండటం ఉపకరిస్తుంది. చాలా కంపెనీలు స్టాటిస్టిక్స్, డేటా అనలిటిక్స్, డేటా సైన్స్, సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ ఉన్న వారికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఎంబీఏ చేసినవారికి కూడా అవకాశాలున్నాయి.

లక్షల కోట్ల టర్నోవర్లు కలిగిన బహుళజాతి కంపెనీల దగ్గర్నుంచి... అప్పుడప్పుడే ఉనికి చాటుకునే స్టార్టప్ సంస్థల వరకూ.. అందరికీ తమ వ్యాపారం అభివృద్ధిలోకి రావడమే కావాలి. ఇందుకోసం ఎన్నో విధాలైన పద్ధతులు, విధానాలు, విశ్లేషణలు అవసరమవుతుంటాయి. అలా సంస్థల భవిష్యత్తును నిర్ణయించే కీలక నిర్ణయాల్లో బిజినెస్ ఇంటెలిజెన్స్/అనలిటిక్స్‌ది చాలా ముఖ్యమైన పాత్ర.. అందుకే ఇప్పుడు ఇదొక లాభదాయకమైన కెరియర్‌గా రూపుదిద్దుకుంటోంది. మరి ఇందులో విద్యార్థులకు ఎటువంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి, ఏ విధమైన ఉద్యోగాలు దొరుకుతున్నాయి, మొదలైన వివరాల్లోకి వెళితే...

బిజినెస్ ఇంటెలిజెన్స్.. భలే ఛాన్స్!

వ్యాపారం ఉందీ అంటే దాన్ని నడిపించే సమర్థ వ్యవస్థ, మెరికల్లాంటి నిపుణులు కూడా ఉండాలి. అందుకే బిజినెస్ ఇంటెలిజెన్స్/అనలిటిక్స్‌కు గత కొన్నేళ్లుగా ఆదరణ పెరుగుతోంది. గతంలో కంపెనీల్లో ఏళ్లతరబడి అనుభవం ఉన్న సీనియర్లు మాత్రమే ఈ విధమైన విధులు నిర్వర్తించేవారు. కానీ ఇప్పుడు దీనికి తగిన కోర్సులు, అధ్యయనం చేసే అవకాశాలు అందుబాటులోకి రావడం వల్ల తాజాగా చదువులు పూర్తిచేసిన వారు కూడా కొలువుల్లోకి వెళ్తున్నారు.

■ డేటా అనలిటిక్స్, మైనింగ్, విజువలైజేషన్, టూల్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్... వంటి వివిధ అంశాలన్నీ కలగలిసిందే బిజినెస్ ఇంటెలిజెన్స్. సమాచారాన్ని సద్వినియోగం చేసుకుంటూ, టెక్నాలజీ - మానవ వనరులను సమర్థంగా ఉపయోగించుకుంటూ, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు చేకూరేలా చేయడమే దీని అంతిమ ధ్యేయం.

■ బిజినెస్ ఇంటెలిజెన్స్ ఉద్యోగాలు సాధారణంగా మూడు విధాలుగా ఉంటుంటాయి.. అవి అనలిటిక్స్, ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్. ఇవన్నీ ప్రధానంగా సమాచారాన్ని ఆధారంగా చేసుకుని పనిచేసేవే. ఈ కొలువుల్లో ఉన్నవారు సృష్టించే ఇన్‌సైట్స్‌కు చాలా విలువ ఉంటుంది. ఇవి కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి, లాభాలు పెంచుకోవడానికి, పోటీని తట్టుకునేందుకు... ఇలా చాలా విధాలుగా ఉపయోగపడతాయి. అసలు ఒక సంస్థ విజయవంతమవుతుందా లేదా అనేది ఈ విభాగపు నిపుణుల మీద ఆధారపడి ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు.

కోర్సులు

■ ఆఫ్‌లైన్‌లో ఐఐటీ రూర్కీ, ఐఐఎం రోహ్‌తక్, ఐఐఎం ట్రిచీ, ఐఎస్‌బీ (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్) వంటి చాలా ప్రముఖ సంస్థలు ఇందులో వివిధ కోర్సులు అందిస్తున్నాయి.

■ ఆన్‌లైన్‌లో మైక్రోసాఫ్ట్, కోర్సెరా, యుడెమీ, ఎడ్‌ఎక్స్, డేటాక్యాంప్, లింక్డిన్ లెర్నింగ్, ఎడ్యురేకా, క్యూబికల్ వంటి సంస్థలు అందిస్తున్న బిజినెస్ ఇంటెలిజెన్స్ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది. వీటి ద్వారా మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకోవచ్చు.

■ ఇందులో చేరినవారు అసెట్ మేనేజ్‌మెంట్, డేటా అనలిస్ట్, క్వాంటిటేటివ్ అనలిస్ట్, బిజినెస్ ఇంటెలిజెన్స్ అనలిస్ట్, కస్టమర్ ఇన్‌సైట్ అనలిస్ట్, బిజినెస్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్, డెవలపర్, ఆర్కిటెక్ట్, మేనేజర్ వంటి ఉద్యోగాలతోపాటు ఇతర ఫైనాన్స్ కెరియర్లలోకి ప్రవేశించగలరు.

ఇస్రోలో ఉద్యోగాలు

ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఆధ్వర్యంలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (మహేంద్రగిరి).. క్రయోజనిక్ ప్రొపల్లెంట్స్‌ను ఉత్పత్తి చేసి ఇండియన్ రాకెట్ ప్రోగ్రాం కోసం నరఫరా చేస్తుంది. రాకెట్ ప్రయోగానికి అవసరమయ్యే వివిధ పరికరాలనూ ఇక్కడ తయారుచేస్తారు. ఈ సంస్థ తాజాగా వివిధ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

పోస్టును అనుసరించి దరఖాస్తుదారులు సంబంధిత స్పెషలైజేషన్‌లో పదోతరగతి/డిప్లొమా/ ఇంజినీరింగ్ డిప్లొమా పాసవ్వాలి. 24.04.2023 నాటికి అభ్యర్థుల వయసు 18-35 సంవత్సరాలు ఉండాలి. ఫైర్‌మ్యాన్ 'ఎ' పోస్టుకు గరిష్ఠ వయసు 25 సంవత్సరాలు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్దిష్ట వర్గాల అభ్యర్థులకు గరిష్ఠ వయసులో మినహాయింపు ఉంటుంది.

ప్రకటించిన పోస్టుల్లో.. టెక్నికల్ అసిస్టెంట్ (మెకానికల్)-15, టెక్నికల్ అసిస్టెంట్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)-4, టెక్నికల్ అసిస్టెంట్ (ఎలక్ట్రికల్)-1, టెక్నికల్ అసిస్టెంట్ (కంప్యూటర్ సైన్స్)-1, టెక్నికల్ అసిస్టెంట్ (సివిల్)-3, టెక్నీషియన్ 'బి' (ఫిట్టర్)-20, టెక్నీషియన్ 'బి' (ఎలక్ట్రానిక్ మెకానిక్)-3, టెక్నీషియన్ 'బి' (వెల్డర్)-3, టెక్నీషియన్ 'బి' (రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ)-1, టెక్నీషియన్ 'బి' (ఎలక్ట్రీషియన్)-2, టెక్నీషియన్ 'బి' (ప్లంబర్)-1, డ్రాఫ్ట్స్‌మ్యాన్ 'బి' (సివిల్)-1 హెవీ వెహికల్ డ్రైవర్-ఎ-5, లైట్ వెహికల్ డ్రైవర్ 'ఎ'-2 పోస్టులు ఉన్నాయి.

ఫైర్‌మ్యాన్: ఫైర్‌మ్యాన్-ఎ పోస్టుకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు దరఖాస్తుతోపాటుగా ప్రిలిమినరీ మెడికల్ ఎగ్జామినేషన్ (పీఎంఈ) సర్టిఫికెట్‌ను కూడా అప్‌లోడ్ చేయాలి. ఇది ఆర్నెల్లు చెల్లుబాటవుతుంది.

ఫిజికల్ ఫిట్‌నెస్ ప్రమాణాలు: జనరల్ కేటగిరీకి చెందిన పురుష అభ్యర్థులు 165 సెం.మీ.ఎత్తు, 50 కేజీల బరువు ఉండాలి. ఛాతీ చుట్టు కొలత 81 సెం.మీ., గాలి పీల్చినప్పుడు 86 సెం.మీ ఉండాలి. మహిళలు 155 సెం.మీ. ఎత్తు, 43 కేజీల బరువు ఉండాలి.

- అభ్యర్థులను ముందుగా తాత్కాలిక ప్రాతిపదికన తీసుకున్నప్పటికీ ఉద్యోగాలను పర్మనెంట్ చేసే అవకాశం ఉంటుంది.
- హెవీ వెహికల్ డ్రైవర్-ఎ, లైట్ వెహికల్ డ్రైవర్-ఎ పోస్టులకు డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత పనిచేసిన అనుభవం ఉండాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 24.04.2023
వెబ్‌సైట్: www.iprc.gov.in

ఎంపిక ఎలా?

కంప్యూటర్ ఆధారిత పరీక్ష/ స్కిల్ టెస్ట్/ పీఈటీ ఆధారంగా ఎంపిక ఉంటుంది. టెక్నికల్ అసిస్టెంట్/టెక్నీషియన్ 'బి'/ డ్రాఫ్ట్స్‌మ్యాన్ 'బి' పోస్టులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఉంటాయి. హెవీ వెహికల్ డ్రైవర్ 'ఎ'/ లైట్ వెహికల్ డ్రైవర్ 'ఎ' పోస్టులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ (డ్రైవింగ్ టెస్ట్) ఉంటాయి. ఫైర్‌మ్యాన్ 'ఎ' పోస్టుకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ (ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్) ఉంటాయి.

స్కిల్‌టెస్ట్:

టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్ 'బి', డ్రాఫ్ట్స్‌మ్యాన్ 'బి' పోస్టులకు ఎకడమిక్ సిలబస్ ఆధారంగానే స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు. దీనికి 100 మార్కులు. కనీసార్హత మార్కులు 50.

- హెవీ వెహికల్ డ్రైవర్ 'ఎ', లైట్ వెహికల్ డ్రైవర్ 'ఎ' పోస్టులకు స్కిల్ టెస్ట్‌లో భాగంగా డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. దీంట్లో 100 మార్కులకుగాను 60 మార్కులు సాధించాలి.
- ఫైర్‌మ్యాన్ 'ఎ' పోస్టుకు స్కిల్ టెస్ట్ కింద ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ నిర్వహిస్తారు. ఇది రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశలో పాసైనవారిని రెండో దశకు ఎంపికచేస్తారు. దీంట్లో విజయం సాధించినవారిని వైద్య పరీక్షలకు పిలుస్తారు. ఈ రెండు దశల్లోనూ తప్పనిసరిగా అర్హత సాధించాలి. స్టేజ్-1లో 1500 మీటర్ల పరుగును 40 ఏళ్లలోపు పురుషులు 7 నిమిషాల్లో, 40 ఏళ్లపైబడినవాళ్లు 8 నిమిషాల్లో పూర్తిచేయాలి. 800 మీటర్ల పరుగును 40 ఏళ్లలోపు మహిళలు 4 నిమిషాల్లో, 40 ఏళ్లపైబడినవాళ్లు 5 నిమిషాల్లో ముగించాలి. స్టేజ్-2లో 5 మీటర్ల రోప్‌క్లైంబింగ్ (చేతులను మాత్రమే ఉపయోగించాలి), మనిషి బొమ్మను మోస్తూ లక్ష్యాన్ని చేరడం, లాంగ్‌జంప్, 100 మీ. పరుగు మొదలైనవి ఉంటాయి.

దరఖాస్తు ఫీజు: టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుకు రూ.750. టెక్నీషియన్ 'బి'/డ్రాఫ్ట్స్‌మ్యాన్ 'బి'/ ఫైర్‌మ్యాన్ 'ఎ'/ లైట్ వెహికల్ డ్రైవర్ 'ఎ'/ హెవీ వెహికల్ డ్రైవర్ 'ఎ' పోస్టులకు రూ.500. అభ్యర్థులందరూ దరఖాస్తు ఫీజును ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి.

రాతపరీక్షలో ఏ అంశాలు?

ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో ఉంటుంది. అభ్యర్థుల తుది ఎంపికను రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగానే నిర్ణయిస్తారు. టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్ 'బి', డ్రాఫ్ట్స్‌మ్యాన్ 'బి' పోస్టులకు నిర్వహించే రాత పరీక్షలోని ప్రశ్నలను ఎకడమిక్ సిలబస్ నుంచే ఇస్తారు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికీ 0.33 మార్కులను తగ్గిస్తారు. రాత పరీక్షలో పాస్ కావాలంటే జనరల్ అభ్యర్థులు 80 మార్కులకు 32 మార్కులు సాధించాలి.

- ఫైర్‌మ్యాన్ 'ఎ' పోస్టుకు నిర్వహించే రాత పరీక్షలో బేసిక్ కెమిస్ట్రీ, ఎల్‌పీజీ ప్రాపర్టీస్, ప్రెషర్, వాల్యూమ్, టెంపరేచర్‌ల మధ్య సంబంధం, సిలెండర్స్, కోన్స్ వాల్యూమ్స్, వాటర్, ఇనర్ట్ గ్యాసెస్ ప్రాపర్టీస్, ఎలక్ట్రిసిటీ వినియోగంలో బేసిక్స్, సింపుల్ అరిథ్‌మెటిక్ (పదో తరగతి స్థాయి), బేసిక్ ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు ఉంటాయి.
- రాతపరీక్షలో 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. నెగెటివ్ మార్కులు ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికీ 0.25 మార్కులు తగ్గిస్తారు. దీంట్లో ఉత్తీర్ణత సాధించాలంటే 50 మార్కులు సంపాదించాలి.
- హెవీ వెహికల్ డ్రైవర్ 'ఎ', లైట్ వెహికల్ డ్రైవర్ 'ఎ' పోస్టుకు నిర్వహించే రాత పరీక్ష పార్ట్-ఎలో 50 ప్రశ్నలుంటాయి. మోటర్ వెహికల్ యాక్ట్ 1988లోని వివిధ సెక్షన్లు, డ్రైవర్స్ లైసెన్సింగ్, మోటర్ వెహికల్స్ రిజిస్ట్రేషన్, ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ కంట్రోల్, ట్రాఫిక్ కంట్రోల్, మోటర్ వెహికల్స్ ఇన్సూరెన్స్, అఫెన్స్, పెనాల్టీస్, ప్రొసీజర్, యాక్సిడెంట్ క్లయిమ్స్, యాక్సిడెంట్ క్లయిమ్స్ ట్రైబ్యునల్స్. పార్ట్-బిలో (15 ప్రశ్నలు) ఎనిమిదో తరగతి స్థాయిలో.. బేసిక్ ఇంగ్లిష్ ప్రశ్నలు అడుగుతారు. సినానిమ్స్, యాంటనిమ్స్, యూజ్ ఆఫ్ కరెక్ట్ వెర్బ్స్, ఫిల్ ఇన్ ద బ్లాంక్స్ ఉంటాయి. పార్ట్-సిలో (15 ప్రశ్నలు) పదో తరగతి స్థాయిలో బేసిక్ అరిథ్‌మెటిక్ ప్రశ్నలు. అడిషన్, సబ్‌ట్రాక్షన్, మల్టిప్లికేషన్, డివిజన్, పర్సంటేజ్, రేషియో, యావరేజ్ అంశాలపై ప్రశ్నలు ఇస్తారు. పార్ట్-డిలో (20 ప్రశ్నలు) జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, దేశంలోని రాష్ట్రాలు, రాజధానులు, భూగోళశాస్త్ర అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.
- 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి రెండు గంటలు. ప్రశ్నకు 1 మార్కు. ప్రతి తప్పు సమాధానానికీ 0.25 మార్కులు తగ్గిస్తారు. ఈ పరీక్షలో పాస్‌కావడానికి పార్ట్-ఎలో 50 శాతం మార్కులు, మిగతా మూడు పార్టుల్లో కలిపి 50 శాతం మార్కులు సాధించాలి. నాలుగు పార్టుల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను స్కిల్ టెస్ట్‌కు ఎంపికచేస్తారు.

వర్క్ ఫ్రమ్ హోమ్ తాజా ఇంటర్న్‌షిప్‌లు

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: హీలియో న్యూట్రిషన్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 13
అర్హతలు: కాపీ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఫేస్‌బుక్ యాడ్స్, గూగుల్ యాడ్‌వర్డ్స్, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/6e30d6

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: క్యూరేటెడ్ క్యాటరింగ్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 13
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, ఫేస్‌బుక్ మార్కెటింగ్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/8c297d

ఇన్‌ఫ్లుయెన్సర్ రిలేషన్స్ అండ్ డేటా వర్క్
సంస్థ: మైరివ్యూ
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 13
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/74103c

వరంగల్‌లో
మొబైల్ యాప్ డెవలప్‌మెంట్
సంస్థ: మాగ్నిఫై ఐటీ
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
అర్హతలు: ఆండ్రాయిడ్, ఫైర్‌బేస్, ఫ్లట్టర్, ఐఓఎస్, జావా, కాట్లిన్, రియాక్ట్ నేటివ్, రెస్ట్ ఏపీఐ నైపుణ్యాలు
internshala.com/i/05f632

వేసవి పరీక్షా కాలం జాగ్రత్త పడుతున్నారా!

వేసవి ఎండల తాపం పెరుగుతోంది.. విద్యార్థులకు ఆ వేడిని మరింత పెంచడానికి పరీక్షలు ఉండనే ఉన్నాయి! ఒకపక్క అవిశ్రాంతంగా సాగే సన్నద్ధత, మరోపక్క భగభగ మండే సూర్యుడి నడుమ నలిగిపోకుండా ఉండాలంటే... వాతావరణానికి తగినట్టు చక్కని జాగ్రత్తలు తీసుకుంటూ ప్రిపేర్ అయితే సరి!

● ఏదన్నా పనిలో ఉంటే విద్యార్థులు నీళ్లు తాగడం కూడా మర్చిపోతుంటారు. ముఖ్యంగా ఇలాంటి పరీక్షల సీజన్‌లో మరీనూ. కానీ అలా అస్సలు చేయొద్దు. శరీరానికి తగిన మోతాదులో ద్రవాలు అందకపోతే డీహైడ్రేషన్, యాంగ్జైటీ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అందుకే ఎంత ఒత్తిడిలో ఉన్నా పుస్తకాల పక్కనే నీళ్ల సీసా ఉంచుకుని తాగుతూ ఉండటం, సమయాన్నిబట్టి పండ్లరసాలు, గ్లూకోజ్, బార్లీ వంటివి తీసుకోవడం చేయాలి.

● చాలామంది విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లేటప్పుడు ఆకర్షణీయమైన దుస్తులు ధరించాలనే ఆలోచనతో సౌకర్యంగా లేనివి కూడా వేసుకుంటూ ఉంటారు. కానీ అలా చేయడం వల్ల మరింత వేడిమి బారిన పడతారు. ఈ సమయంలో పలుచని, తేలికైన, సౌకర్యంగా ఉండే కాటన్ దుస్తులు, తేలికపాటి రంగులు ధరించడమే మేలు.

● వీలైనంత వరకూ ఇంట్లోనే చదువుకోవడం, బయటకు వెళ్లాల్సి వచ్చినా మిట్టమధ్యాహ్నాలు తిరగకపోవడం మంచిది. గొడుగు, టోపీ వంటివి వాడటం ఉత్తమం.

● సాధారణంగా చుట్టూ ఉన్న వాతావరణం మన మూడ్‌ను ప్రభావితం చేస్తూ ఉంటుంది. అందుకే బాగా చలి వేస్తున్నప్పుడు బద్ధకంగానూ వేడిమి ఎక్కువగా ఉన్నప్పుడు అందోళనగానూ అనిపిస్తుందని చాలా పరిశోధనల్లో తేలింది. అయితే వేసవిలో పరీక్షలకు ప్రిపేర్ అవ్వడం తప్పదు కాబట్టి వీలైనంత వరకూ ఉదయం, సాయంత్రం, తెల్లవారుజాము సమయాల్లో... ప్రశాంతంగా అనిపించే చోట చదువుకోవడానికి కూర్చోవడం మంచిది. ఇలాచేస్తే చదివింది ఎక్కువ గుర్తుంటుంది కూడా.

● వేసవిలో శారీరక వ్యవస్థలన్నీ నెమ్మదిగా పనిచేస్తుంటాయి. ఇలాంటప్పుడు జీర్ణమయ్యేందుకు అధిక సమయం తీసుకునే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం అంత మంచిది కాదు. తేలికగా అరిగిపోయే ఆహారంతోపాటు తాజా పండ్లు, కూరగాయలు తినాలి. వేపుళ్లు, అనారోగ్యకరమైన చిరుతిళ్లకు దూరంగా ఉండాలి.

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఎస్ఎస్‌సీ- కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ లెవల్ ఎగ్జామ్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ).. తాజాగా కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ లెవల్ (సీజీఎల్) పరీక్ష-2023 ప్రకటన విడుదల చేసింది. దీని ద్వారా వివిధ కేంద్రమంత్రిత్వ శాఖల్లోని గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లోని పోస్టులను భర్తీ చేస్తారు. టైర్-1, టైర్-2 తదితర పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

★ ఖాళీలు: 7,500

విద్యార్హతలు: పోస్టును అనుసరించి ఏదైనా డిగ్రీ, సీఏ/ సీఎంఏ/ సీఎస్/ పీజీ డిగ్రీ/ ఎంబీఏ (ఫైనాన్స్).

వయసు: 01.08.2023 నాటికి ఖాళీలను అనుసరించి 18-27 ఏళ్లు, 20-30 ఏళ్లు, 18-30 ఏళ్లు, 18-32 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కు మూడేళ్ల పాటు గరిష్ఠ వయసులో సడలింపు కల్పించారు. వీరితో పాటు దివ్యాంగులకు ప్రత్యేకంగా సడలింపు ఇచ్చారు.

ఎంపిక: టైర్-1, టైర్-2 ఎగ్జామినేషన్, డేటా ఎంట్రీ స్పీడ్ టెస్ట్, ఫిజికల్/ మెడికల్ టెస్టుల ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 03.05.2023.
ఆఫ్‌లైన్ చలానా జనరేషన్‌కు చివరి తేదీ: 04.05.2023.
చలానా ద్వారా ఫీజు చెల్లింపు గడువు: 05.05.2023.
టైర్-1 పరీక్ష (కంప్యూటర్ ఆధారిత పరీక్ష): జులై, 2023.
టైర్-2 పరీక్ష: ప్రకటించాల్సి ఉంది.
వెబ్‌సైట్: https://ssc.nic.in/

ఎయిమ్స్-రాయ్‌బరేలిలో 39 సీనియర్ రెసిడెంట్లు

రాయబరేలీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) 39 సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, పీఎంఆర్, సైకియాట్రీ, రేడియాలజీ, యూరాలజీ, ట్రాన్స్‌ప్లాంటేషన్ మెడిసిన్, న్యూరోసర్జరీ తదితరాలు.

అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ ఎంసీహెచ్.

వయసు: 45 ఏళ్లు మించకూడదు. **దరఖాస్తు ఫీజు:** రూ.1000.

ఎంపిక: రాతపరీక్ష ద్వారా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 07.04.2023. **రాతపరీక్ష తేదీ:** 09.04.2023.

డెపార్ట్‌మెంటల్ అసెస్‌మెంట్ పరీక్ష: 10.04.2023.

వెబ్‌సైట్: https://aiimsrbl.edu.in/recruitments

బీహెచ్ఈఎల్-బెంగళూరులో ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) 10 ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్స్.

అర్హత: కనీసం 60 శాతం మార్కులతో ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్స్ విభాగంలో డిప్లొమా.

అనుభవం: కనీసం ఏడాది పని అనుభవం ఉండాలి.

వయసు: 32 ఏళ్లు మించకూడదు.

ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు: ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

చిరునామా: AGM (HR), Bharat Heavy Electricals Limited, Electronics Division, P. B. No. 2606, Mysore Road, Bengaluru - 560026.

దరఖాస్తు ఫీజు: రూ.200.

దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 10.04.2023.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 29.04.2023.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 06.05.2023.

వెబ్‌సైట్: https://careers.bhel.in/bhel/jsp/#openings

ప్రవేశాలు

ఏపీ ఆర్‌జేసీ సెట్-2023

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 10 గురుకుల జూనియర్ కళాశాలల్లో 2023-24 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ (ఆంగ్ల మాధ్యమం) మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏపీ ఆర్‌జేసీ సెట్- 2023 నోటిఫికేషన్ విడుదలైంది.

గ్రూప్స్: ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, ఈఈటీ, సీజీటీ.

మొత్తం సీట్లు: 1,149.

అర్హత: 2023 ఏప్రిల్‌లో జరుగనున్న పదోతరగతి పరీక్షలో మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణత. **ఎంపిక:** ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కులు, రిజర్వేషన్, స్పెషల్‌కేటగిరీ, స్థానికత ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.300.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 24.04.2023.

హాల్‌టికెట్ జారీ తేదీ: 12.05.2023.

ప్రవేశ పరీక్ష తేదీ: 20.05.2023 **ఫలితాల ప్రకటన:** 08.06.2023.

మొదటి దశ కౌన్సెలింగ్: 12.06.2023 నుంచి 14.06.2023 వరకు.

రెండో దశ కౌన్సెలింగ్ తేదీలు: 19.06.2023 నుంచి 21.06.2023 వరకు.

మూడో దశ కౌన్సెలింగ్ తేదీలు: 26.06.2023 నుంచి 28.06.2023 వరకు.

వెబ్‌సైట్: https://aprs.apcfss.in/indexinter.jsp

నిట్ కర్ణాటక, సూరత్‌కల్‌లో ఎంబీ